విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 17 మే 2025 8 పేజీలు

మోదీ విధానాలతో దేశంలో తీవ్ర సంక్షోభం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల

విశాలాంధ్ర-దుగ్గిరాల : ప్రధాని నరేంద్ర మోదీ విధానాల వలన దేశం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిందని, ఆయనకు విదేశీ పర్యటనలు తప్ప దేశంలో ఆక లితో అలమటించే వారి ఆకలి తీర్చాలనే ఆలోచన లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ విమర్శించారు. శుక్రవారం దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో ఆ పార్టీ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తుమ్మపూడి శాఖ కార్యదర్శి షేక్ కరీముల్లా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ దేశంలో అత్యధిక జనాభా తినటానికి తిండి లేక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు తప్ప నిరుద్యోగ యువతకు చేసిందేమీ లేదని ఆయన మండిపడ్డారు. అదే విధంగా దేశంలో రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని పండించిన పంటకి గిట్టుబాటు ధరలు లేక ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. దేశంలో ఉన్న పరిశ్రమలన్నీ మూతపడ్డాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ, ముస్లిం, క్రైస్తవుల మధ్య మత విద్వేషాలను రగులుస్తూ మత హింసను ప్రోత్సహిస్తూ కొనసాగిస్తున్నారని ఆయన మండి పడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యానంద్ నాయకత్వంలో ముస్లింల పైన దాడులకు తెగబడ్డారని ఆయన అన్నారు. నరేంద్ర మోదీ ప్రజల సొమ్మును దోపిడీ చేసి కార్పొరేట్ సంస్థలకు తరలిస్తున్నాడని ఆయన విమర్శించారు. భారత దేశ కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు యాజమాన్యానికి కట్టు బానిసలు చేసే విధంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోట్ల విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్పొరేటర్లకు కొమ్ము కాస్తూ దేశ ప్రజల సంపద మొత్తం

మిగతా 2 లో

సాంకేతిక విధానాలతోనే
అభివృద్ధి సాధ్యం: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: "భారతదేశ అభివృద్ధి, ప్రగతి అనేది ఆధునిక సాంకేతిక విధానాలతో సాధ్యం అవుతుందని, దేశంలో ఆంధ్రప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు భూ సర్వే డిజిటలైజేషన్‌లో ముందడుగులో ఉన్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం గుంటూరులోని ఐటీసీ వెల్కమ్ హోటల్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భూ వనరుల విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమంలో భాగంగా సర్వే, రీసర్వే పై జరుగుతున్న జాతీయ కార్యశాల ముగింపు కార్యక్రమంలో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ సెక్రటరీ మనోజ్ జోషి, కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి, రాష్ట్ర సర్వే సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డైరక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి, ఇన్చార్జి జిల్లా కలెక్టర్ భార్గవ తేజతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్రాలకు నిర్ణీత సమయానికి నిధులు సేకరించడానికి రీ సర్వే కార్యక్రమం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, మనం నిజంగా 2047 నాటికి వికసిత భారతంగా మారాలని కోరుకుంటే, ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. రీ సర్వే కార్యక్రమంలో గ్రౌండ్ ట్రూథింగ్ నూరు శాతం సాధించినందుకు కర్ణాటక, ఇప్పటివరకు

మిగతా 2 లో

ఉద్యోగుల పదోన్నతి పై ఉత్తర్వులు జారీకి
చర్యలు తీసుకోండి

ఎన్జీవో నేతలు శివారెడ్డి, విద్యాసాగర్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వంలోని ఎక్సైజ్ ఉద్యోగులు మరియు వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సర్వీస్ మేటర్లు, ప్రమోషన్ల విషయంలో చర్యలు తీసుకోవాలని, గ్రామ, వార్డు సచివాలయాలలో వైద్య ఆరోగ్యశాఖ విభాగంలో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎంలకు ఏఎన్ఎంలుగా పదోన్నతులు కల్పించడం జరిగిందని ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసేలా చర్యలు కూడా తీసుకోవాలని ఏపి ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.వి. శివారెడ్డి, ఎ. విద్యాసాగర్. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలోని వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్ లో ముఖ్యంగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్లను ఉద్యోగుల సర్వీస్ మేటర్లు తదితర అంశాల మీద చర్యలు తీసుకోవాలని ఉద్యోగులందరికీ ప్రమోషన్ కల్పించే విధంగా ప్రమోషన్ ఛానల్ ను అందరికీ అందుబాటు అయ్యేవిధంగా నిర్వహించాలని కోరారు. ఉద్యోగుల ఉపాధ్యాయులు పిఆర్సి కమిషనర్ నియామకంపై, పెండింగ్ డిఎల్ మంజూరుపై ప్రభుత్వం చూస్తున్నారని ఎన్ జి జీవో నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు వి.వి.ప్రసాద్, కార్యదర్శి పి. రమేష్, గర అధ్యక్షుడు సి.వి.ఆర్. ప్రసాద్, తూర్పు కృష్ణ అధ్యక్షులు ఎ.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ వి. సీతారామయ్య, కంకిపాడు తాలూకా యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తంరాజు, వుయ్యూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల
సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 19వ రోజుకు చేరాయి. వారి దీక్షల్లో పాల్గొని మద్దతు ప్రకటించిన ఆయన మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్ నుంచి పీహెచ్‌డీ వరకు ఉన్నత విద్య చదివినప్పటికీ

మిగతా 2 లో

డెంగీ విష జ్వరాలపై ప్రజలకు అవగాహన ఉండాలి 3లో

పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించాలి 8లో

ఫ్రైడే డ్రైడేతో మలేరియా, డెంగీ దూరం: కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఫ్రైడే డ్రైడేతో మలేరియా, డెంగ్యూను దూరం చేయవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం ఫ్రై డే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద డెంగీ నివారణ అవగాహన ర్యాలీని కమిషనర్ ప్రారంభించారు. ఇంటి లోపల, పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలున్న ప్రాంతాల్లో దోమల లార్వాను గుర్తింపు, వ్యాధుల సంక్రమణపై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వాటి వ్యాప్తికి కారణమైన దోమలు వృద్ధి చెందకుండా అరికట్టాలన్నారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చన్నారు. దోమల రకాలు, జీవిత చరిత్ర, వాటి నివారణకు తీసుకునే చర్యలు, దోమల నివారణకు ఉపయోగించే యంత్ర సామాగ్రి, డ్రోన్లు కటింగ్ మిషన్లు తదితర సామాగ్రి ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో దోమల నివారణకు తీసుకునే చర్యలు, డ్రైడే ఫ్రైడే కార్యక్రమ ఆవశ్యకత, దృఢ సంకల్పంతో మలేరియా, డెంగ్యూ పారద్రోలాలని ప్రతిజ్ఞ చేయించారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించే కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావటం ద్వారా ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మనందరం కంకణ బద్ధులై ఉండాలన్నారు. అధికారులు, యంత్రాగం సమర్ధవంతంగా కార్యక్రమం అమలు చేసి ప్రజల్లో మార్పు తీసుకురావడం ద్వారా ఈ వ్యాధులు నుండి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.సుహాసిని, నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యనాయక్, అధికారులు, సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

మోదీ విధానాలతో దేశంలో తీవ్ర సంక్షోభం

ఆయన కార్పొరేట్ అను కూల వ్యక్తులకు దోచిపెడుతున్నాడని తిరుపతయ్య మండిపడ్డారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాలు తీవ్రం గా నష్టపోయాయని ఆయన విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తానని మోసం చేశారని ఆయన విమ ర్శించారు. మిర్చి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహ త్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదాన్ని నూరిపోస్తున్న మనతోన్మాద శక్తులను అడ్డుకోవాలని ఆయన అన్నారు. మత ఘర్షణలను నరేంద్ర మోదీ ప్రభుత్వం రెచ్చగొడుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

వారు చేస్తున్న ఉద్యోగానికి భద్రత లేదన్నారు. ఒక నిర్దిష్టమైన పనిలేకుండా రకరకాలుగా పనులు చేయిస్తూ పనిభారం పెంచడం సిగ్గు చేటన్నారు. ఉద్యోగులకు వెంటనే పనిభారం తగ్గించాలని డిమాండ్‌చేశారు. కేంద్రం ఇచ్చిన ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఆరేళ్ల పనిచేసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చేశారు. ఎన్‌ఎంహెచ్ ఉద్యోగులతో సమానంగా 23శాతం ఇంక్రిమెంట్ ఇచ్చివేతనాలు చెల్లించాలన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఓపీ దగ్గర నుంచి రోగులకు బీపీ, షుగర్, చిన్న పిల్లలకు క్యాన్సర్ పరీక్షలతో పాటు అనేక రకాల వైద్యుల సలహాలు, సౌకర్యాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సాగర్,రాము,అనుపమ,మస్తాన్. శివ, కోటి, కమల, మధు, భాగ్య, విక్రమ్, ఆసిఫ్, శ్రీనివాసరావు, వీరనారాయణ, అశోక్ గాంధీ స్మారక సమితి వ్యవస్థాపకులు ఈదర గోపీచంద్, ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, చక్రవాకం సత్యనారాయణ రాజు, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ: డీఎంహెచ్‌ఓ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. శర్మిష్ట డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యాలయం నుండి పరాసుపేట సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో సిబ్బంది, పట్టణ పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు స్లోగన్ ప్లకార్డులను చేతపట్టుకుని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డా. శర్మిష్ట మాట్లాడుతూ ప్రజలలో అవగాహన కల్పించుటకు డెంగ్యూ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించి డెంగ్యూ చికిత్స యొక్క ప్రాముఖ్యతను వివరించుట, దోమల నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. డెంగ్యూ వ్యాధి వైరస్ వలన వస్తుందని, ఇది ఎడిస్ ఈజిప్ట్ దోమల ద్వారా మనిషి నుంచి మనిషికి సంక్రమిస్తుందని, దీనినే టైగర్ దోమ అని పిలుస్తారని, ఈ దోమలు ఇంటిలోనైనా, ఆవరణలోనైనా పగటిపూట మాత్రమే కుడతాయని తెలిపారు. దీని లక్షణాలు ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి విపరీతమైన కండరాలు, కీళ్ళ నొప్పులు, కంటి చూపు తగ్గుట, శరీరంపై ఎర్రటి దద్దురులు, చిగుళ్ల నుంచి రక్తస్రావం, అధిక దాహం, నోరు ఎండిపోవుట ఈ వ్యాధి ప్రధాన లక్షణాలన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందన్నారు. జిల్లా మలేరియా అధికారి బి. రామారావు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిలో డెంగీ ఎమరెజ్ జ్వరం, డెంగీ షాక్ సిండ్రోమ్ ప్రమాదకరమైనవని, డెంగ్యూ వ్యాధి వచ్చిన చికిత్స తీసికోవడం కంటే ముందే నివారణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. నీటి నిల్వలను పరిశీలించడం, శుభ్రం చేయడం, మూతలు పెట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధిని ఓడించండి అనే నానుడిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిబ్బందిని ఆదేశించారు.

రక్తహీనతకు కిశోర బాలలు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-ఉయ్యూరు: కిశోరి వికాసం వేసవి శిక్షణ తరగతుల లో భాగంగా ఈరోజు బోళ్లపాడు అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం యుక్త వయసు బాలల్లో రక్తహీనత లోపం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. అంగన్వాడీ కార్యకర్త ఇందిర కిశోర బాలబాలికలకు రక్తహీనత వలన వచ్చే నష్టాలు గురించి వివరించారు. రక్తహీనత లోపించకుండా ఐరన్ ఎక్కువగా లభించే ఆహార పదార్థాలు తీసుకోవాలని ప్రతిరోజు ఆహారంతోపాటు ఏదో ఒక పండు తినాలన్నారు. పాలు, ఆకుకూరలు, గుడ్లు ,మొలకెత్తిన విత్తనాలు రోజు ఒక చిక్కి విటమిన్ సి ఉండే నిమ్మ, నారింజ, ఉసిరి లాంటి పదార్థాలు తీసుకోవడం వల్ల బాడీలో ఐరన్ కంటెంట్ వృద్ధి చెందుతుందని వివరించారు. పంచాయతీ వార్డ్ సభ్యులు, జొన్నల లావణ్య, ఏఎన్ఎం రోహిణి లక్ష్మి, ఆశా వర్కర్ సుజాత, అంగన్వాడి వర్కర్స్ జయచింత, బాలబాలికలు పాల్గొన్నారు.

కాటూరులో: కిశోరి వికాసం వేసవ శిక్షణ తరగతులు నిర్వహించారు. సచివాలయం పరిధిలో అంగన్వాడి కేంద్రం1 లో అంగన్వాడీ కార్యకర్త కె. ఝాన్సీ లక్ష్మి కిశోర్ బాలికలను ఉద్దేశించి రక్తహీనత నివారణ తో పాటు యుక్త వయసు బాలబలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ కంకిపాడు ఆకునూరు బాలబాలికలు పాల్గొన్నారు.

సాంకేతిక విధానాలతోనే అభివృద్ధి సాధ్యం: పెమ్మసాని

పరిష్కరించని భూముల వ్యవహారాన్ని పరిష్కరిస్తున్న అస్సాంను, 40 సెంటీమీటర్ల అధిక-స్పష్టత గల శాటిలైట్ చిత్రాలతో ముందుకు వస్తున్న రాజస్థా న్‌ను కూడా అభినందించాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , శాఖ ఉన్నతాధికారులు మొత్తం పరిపాలనా యంత్రాంగం ఎంతో అద్భుతమైన పనిని కేవలం 10 నెలల్లోనే పూర్తి చేసి, ప్రోత్సాహక నిధులలో సింహభాగాన్ని దక్కించుకున్నారన్నారు. అలాగే, పౌర సాధికారత, సమాజం యొక్క భాగస్వామ్యం కోసం పని చేస్తున్న బీహార్ మరియు ఒడిశాను, మరియు అత్యంత పారదర్శక భూ రికార్డు వ్యవస్థను అభివృద్ధి చేస్తున్న హర్యానాను, అలాగే మొదటి మరియు రెండవ తాత్కాలిక సర్వేలు పూర్తి చేసిన త్రిపుర రాష్ట్రాన్ని కూడా అభినందించాలన్నారు. మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ పట్టణాల్లో రెవెన్యూ రికార్డులు పక్కాగా అమలు చేయడం, భూ వివాదాలకు చెక్ పెట్టేందుకు నేషనల్ జియోస్పాటిల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్షా) కార్యక్రమంను కేంద్రం తీసుకువచ్చిందన్నారు. వికసిత్ భారత్ 2047 ద్వారా దేశాన్ని ప్రధాని మోడీ, స్వర్ణాంధ్ర 2047 ద్వారా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తిగా అభివృద్ధి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. పట్టణాల్లో పారదర్శకమైన , సమర్థవంతమైన పాలన అందించేందుకు నక్షా కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ సెక్రెటరీ మనోజ్ జోషి మాట్లాడుతూ నాణ్యమైన భూ రికార్డులు నిర్వహించే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ దాదాపు రూ.1000 కోట్ల వరకు ప్రోత్సాహక నిధులను అందిస్తుందన్నారు. ఆర్వోఆర్ లో 80 శాతంకు పైగా వ్యక్తిగత ఖాతాలు ఉంటే దానిని నాణ్యమైన భూ రికార్డులుగా గుర్తించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేంద్ర భూ వనరుల శాఖ డైరెక్టర్ శ్యామ్ కుమార్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ్, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన సర్వే ల్యాండ్ రికార్డ్సు ఉన్నతాధికారులు, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజా వలి, ఆర్డీవో శ్రీనివాసులు, సర్వే ల్యాండ్ రికార్డ్సు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

19 నుంచి పది సప్లిమెంటరీ పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ: పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కేంద్రాలను సిద్దంగా ఉంచాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో డిఆర్ఓ ఎం లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 6149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకోసం 30 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు మే, 19వ తేదీ నుండి 24 వతేదీ వరకు జరుగుతాయని, ఈ పరీక్షలలో 1677 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు ప్రతీ పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లు ఏర్పాటుచేయాలని, వేసవిని దృష్టిలో తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పదవతరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 59 మంది, చీఫ్ సూపరింటెండెంట్ లను, 7 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు.

పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని డీఆర్వో ఆదేశాలు

పరీక్షల నిర్వహణకు 300 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ కు అంతరాయం లేకుండా సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ సెల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. ఆర్ టి సి అధికారులు పరీక్షల సమయాలకు అనుగుణంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు సిసి కెమెరాల నిఘాలో ఉంటాయన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని డిఆర్వో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఓ యు వి సుబ్బారావు, నగరపాలక సంస్థ, విద్యుత్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోధనలో సాంకేతికత మేళవించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): 21వ శతాబ్దపు విద్యార్థులను తీర్చిదిద్దడానికి బోధనలో అధునాతన పద్ధతులు తీసుకురావడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగించాలని, అప్పుడే ఉపాధ్యాయులు విద్యార్థులకు పరిపూర్ణమైన జ్ఞానాన్ని అందించగలుగుతారని ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు అన్నారు. ఎస్ ఆర్ ఎస్ వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులకు పది రోజుల పాటు నిర్వహించిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ నేటితర విద్యార్థులు సాంకేతికంగా ఎంతో ముందు ఉంటున్నారని, అంతే వేగంగా ఉపాధ్యాయులు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కోడింగ్ మరియు రోబోటిక్స్ అంశాలను తరగతి గదుల బోధనలో అన్వయించడం ద్వారా విద్యార్థులకు పాఠాలను మరింత ఆసక్తిగా బోధించవచ్చు అన్నారు. బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ఎస్ కే దుర్గ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లోని అంశాలను ప్రయోగాత్మకంగా వివరించినప్పుడే విద్యార్థులకు ఆ అంశాల పట్ల పూర్తి అవగాహన ఏర్పడుతుంద న్నారు. విజ్ఞాన శాస్త్రాలు గణితం బోధించే ఉపాధ్యాయులు తప్పనిసరిగా సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు తమ పుణ్యాలను పెంచు కోవాల న్నారు. బీఈడీ కళాశాల సెక్రెటరీ మాజేటి సతీష్ కుమార్ మాట్లాడుతూ రోబోటిక్స్ ద్వారా బోధనలో విప్లవాత్మక మార్పులు తేవటం సాధ్య మవుతుందన్నారు. రిసోర్స్ పర్సన్ ప్రదీప్ కుమార్, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి, బీఈడీ కళాశాల అధ్యాపకులు పి స్వరూప, నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లను అతిథులు అందజేశారు.

ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో 'ఒయాసిస్ జననీ యాత్ర' ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : మే నెలను మాతృత్వ మాసంగా జరుపుకోవడానికి, భారతదేశపు అత్యంత నమ్మకమైన ఫెర్టిలిటీ ఎక్స్‌పర్ట్ అయిన ఒయాసిస్ ఫెర్టిలిటీ వారు ఈ మదర్స్ డే రోజున విజయవాడ నుండి మొదలు పెట్టి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ అంతటా 30 రోజుల పాటు, 30-పట్టణాలలో జర్నీ అనే ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించింది. ఒయాసిస్ జనని యాత్ర బస్సును విజయవాడ-తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్ క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎం, ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి ఇతర ప్రముఖులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన రావు మాట్లాడుతూ, "సంతానోత్పత్తి గురించి అవగాహన పరిమితంగా ఉందన్నారు. ముఖ్యంగా అపోహలు తప్పుడు నమ్మకాలు కొనసాగుతున్న వెనుకబడిన ప్రాంతాలలో. అత్యంత అవసరమైన వారికి నమ్మకమైన వైద్య మార్గదర్శకత్వం మరియు మద్దతును అందించడం ద్వారా ఈ అంతరాన్ని తొలగించడానికి ప్రారంభమైన ఈ ఒయాసిస్ జననీ యాత్రలో భాగం కావడం నాకు సంతోషంగా ఉంద న్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్ క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎం మాట్లాడుతూ, "సంతానోత్పత్తి సవాళ్లు యువతను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఒయాసిస్ జననీ యాత్ర ద్వారా, సంతానోత్పత్తి శాస్త్రంలో తాజా పురోగతితో చిన్న చిన్న కమ్యూనిటీలకు కూడా నిపుణుల సంతానోత్పత్తి సంరక్షణ మరియు పూర్తి సమాచారాన్ని నేరుగా అందించడం ద్వారా పరిస్థితిని మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క రీజనల్ మెడికల్ హెడ్ %&% ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట సుజాత వెల్లంకి మాట్లాడుతూ, " సంతానోత్పత్తి లోపం అనేది ఇకపై కేవలం వైద్య సమస్య మాత్రమే కాదు- ఇది పెరుగుతున్న జీవనశైలి సమస్యగా ఉన్నదన్నారు. తల్లిదండ్రులు కావాలనే వారికి సకాలంలో మద్దతు మరియు ఆశను అందిస్తున్నామన్నారు. అవగాహనను అవకాశంతో కలపడం ద్వారా, వ్యక్తులు వారి పునరుత్పత్తి ఆరోగ్యం గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కల్పించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-గన్నవరం: నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఐ గన్నవరం పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచందర్ జోషి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం గన్నవరం పట్టణంలోని సచివాలయం2లో ఇళ్ల పట్టాల అర్జీలను సచివాలయం సిబ్బందికి అందజేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో సీఎం చంద్రబాబు నాయుడు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇస్తానని హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. ఇల్లు నిర్మాణానికి మెటీరియల్ ధరలు పెరగటం వలన ఇటుక సిమెంటు ఇసుక ఐరన్ రేట్లు పెరగడంతో లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలంటే భారంగా ఉంటుందని అందువల్ల ప్రభుత్వమే ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి కార్యవర్గ సభ్యులు కట్టవరపు విజయరావు సిహెచ్ వెంకటేశ్వరరావు సభ్యులు నూతక్కి మోహన్ రావు అర్జీదారులు గోగం దానబాబు కురేటి సుగుణ రావు నాగ సత్యనారాయణ ఎస్ కే రాభాని, సుభాని తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ ప్రాంతీయ పశు వైద్యశాలలోపశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 50 శాతం సబ్సిడీపై పశువుల దాణా బస్తాలను పంపిణీ చేశారు. అలాగే మండలంలోని పశువైద్యశాలలకు 16 టన్నుల దాణా బస్తాలను సంబంధిత సిబ్బందికి అందజేశారు. 50 కిలోల పశువుల దాణా బస్తా 1110 రూపాయలు కాగా 50 శాతం సబ్సిడీపై 555 కి రైతులకుపంపిణీచేశారు. మరొక 30 కందులు మండలానికి కేటాయించే అవకాశాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ దివాకర్ పర్యవేక్షణ లో జరిగిన పశువుల దాణా పంపిణీకి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు పాల్గొని రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ మనోజ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అక్సిడేట్ పనులు పరిశీలించిన గౌతమ్



విశాలాంధ్ర-అవనిగడ్డ: పులిగడ్డ క్యాంప్ బెల్ అక్విడెట్ పనులను నాణ్యత లోపం లేకుండా పటిష్టంగా నిర్వహించాలని వైసీపీ యువనేత గౌతమ్ అన్నారు దివిసీమ ప్రజల జీవనాడి పులిగడ్డ క్యాంప్ బెల్ అక్విడెట్ కు గత కొన్ని రోజులుగా మరమత్తు పనులు జరుగుచుండగా, జరుగుచున్న పనుల పురోగతిని మరియు నాణ్యతను పరిశీలించడానికి శుక్రవారం అక్విడెట్ వద్దకు యువనేత వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘ అధ్యక్షులు వర్రే బసవరావు, అద్దంకి శేషు, రాజనాల తేజ, గల్లా జితేంద్ర, తోపాటు పలువురు పాల్గొన్నారు.

బస్టాండును మెరక చేయాలి

విశాలాంధ్ర - గుడివాడ : కొద్దిపాటి వర్షానికే చెరువులా మారి ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యంగా తయారవుతున్న గుడివాడ బస్టాండును బాగుచేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం మండల కార్యదర్శి ఆర్.సి.పి.రెడ్డి డిమాండ్ చేశారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం: సీడీపీఓ

విశాలాంధ్ర - బంటుమిల్లి : ఆడపిల్ల భవిష్యత్తును కాపాడడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని, అలాగే కిషోరి బాలికలు ఎటువంటి ఆకర్షణలకులోను కాకుండా శ్రద్ధగా చదువుకొని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని బంటుమిల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి విద్యార్థినులకు సూచించారు. మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామ అంగన్వాడీ ఒకటవ కేంద్రం వద్ద కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో బాగంగా శుక్రవారం అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా పాల్గొన్న సిడిపిఒ ఎం సముద్రవేణి,ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ మాట్లాడుతూ ఆడపిల్లల అభివృద్ధికి ఆటంకం కలిగించే బాల్య వివాహాలు నేరమని వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకారం అవసర మని అన్నారు.వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియా ప్రభావం ప్రస్తుతం ప్రతి ఒక్కరిపై పడుతుందని వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానికంగా ఉన్న అంగన్వాడీ వర్కర్కి గాని, మహిళా పోలీసుకు గాని పోలీస్ స్టేషన్లో గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి గాని తెలియపరిచి బాల్య వివాహాన్ని అడ్డుకోవాలని పేర్కొన్నారు.అలాగే కిషోర్ బాలికలు రక్తహీనత బారినపడకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి వివరించారు .ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది కె రామలక్ష్మి ,అంగన్వాడీ కార్యకర్తలు నాగేంద్రకుమారి ,కె సుజాత ,పి నాగమణి ,సిహెచ్ వెంకటేశ్వరమ్మ ,ఆశా వర్కర్ జె నాగలక్ష్మీ ,వి ఒ బి భువనేశ్వరి ,కిశోరీ బాలికలు పాల్గొన్నారు.

వంశీకి ఏ హాని జరిగిన చంద్రబాబు, లోకేష్‌దే బాధ్యత

విశాలాంధ్ర-గన్నవరం: మాజీ ఎమ్ ఎల్ ఏ డా వల్లభనేని వంశీ మోహన్ పై పెట్టిన ప్రతి కేసు అక్రమమైనదని గన్నవరం నియోజకవర్గం ప్రజలు భావిస్తున్నారని వంశీ కి ఏ విధమైన హాని జరిగిన పూర్తి భాధ్యత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు,నారా లోకేష్‌దే భాధ్యత అని శుక్రవారం గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ . వంశీని పేదప్రజల హృదయలలో నుండి ఎవరు తీసివేయలేరన్నారు. వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వందలాది మందిపై మహిళలతో సహా అక్రమ కేసులు పెట్టి నెలలు తరబడి జైలులో పెట్టాం అని కూటమి నాయకులు కొందరు శునకానందం పడతారని ఉమో గాని నియోజకవర్గ ప్రజలు మాత్రం తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని ఆమె హెచ్చరించారు.వంశీ కిపసంబంధం లేకపోయినాఆయనపై చాలా అక్రమ కేసులు పెట్టారు ఆయనను జైలు లో 100 రోజులు పైన ఉంచారు. దారిదాపు అన్ని కేసులలో బెయిలు పొందారు జైలులో వంశీ ఆనారోగ్యానికి గురి అయ్యారు అని తెలిసి ప్రజలు చాలా మంది అందోళనకు గురవంశీకి ఏ విధమైన హాని జరిగిన వారే భాధ్యత వాహించల్సి ఉందనిఆమె హెచ్చరించారు.

మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర-నందిగామ: నందిగామలో ఇటీవల సంచలనం రేకెత్తించిన మహిళ హత్య కేసును చేదించిన నందిగామ పోలీసులు హత్య కేసు వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఏసీపీ తిలక్ వివరించిన ప్రకారం ఈనెల 1 తేదీన ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఒక మహిళను అతి కిరాతకంగా 22 కత్తిపోట్లు పొడిచి హత్య చేసి పరారైన అచ్చి నరసింహారావు(పెదబాబు) ను అరెస్టు చేసి మీడియా ముందు గురువారం ప్రవేశపెట్టారు కెవిఆర్ కళాశాల వద్ద నివసించే మల్లెల దుర్గా స్రవంతి అనే మహిళతో అచ్చి నరసింహారావు గత కొంత కాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆమె పై అనుమానం ఆర్థిక లావాదేవీలు కారణంగా ఇద్దరి మధ్య ఘర్షణలు తలెత్తడంతో 22 కత్తిపోట్లు పొడిచి హత్య చేసి పరారైనట్టు ఏసిపి తిలక్ వెల్లడించారు ముద్దాయి అచ్చి నరసింహారావు ను చాకచక్యంగా వ్యవహరించి చందాపురం బైపాస్ వద్ద పట్టుకున్నట్టు ఇతనిపై గతంలో 9 కేసులు నమోదై నట్లు ముద్దాయి వద్ద నుండి కత్తిని సెల్ ఫోన్ కారును సిజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఏసిపి తిలక్ వెల్లడించారు ఈ కేసును చేదించిన సీఐ నాయుడు,ఎస్సై అభిమన్యు మరియు సిబ్బందికి ఏసీపీ తిలక్ రివార్డులు అందించారు

నేడు పరిశ్రమలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ ఎమ్ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిశ్రమల ఆర్థిక ప్రక్రియ క్రమబద్ధీకరణ, అభివృద్ధి పరిశ్రమల ఏర్పాటుకు ప్రఖ్యాత నిపుణులతో ఈనెల 17వ తేదీ శనివారంనాడు ఆటోనగర్ అసోసియేషన్ హాలులో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బాయన వెంకట్రావ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలు అందరూ హాజరై సద్వినియోగం చేసుకోవాలని, వారి అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు. ఎంఎస్ఎంఈ ప్రెసిడెంట్ డి.దుర్గాప్రసాద్, కార్యక్రమాల సమన్వయకర్త పర్వతనేని రవికుమార్ పాల్గొన్నారు.

డెంగీ విష జ్వరాలపై ప్రజలకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-వీరులపాడు: జాతీయ డెంగ్యూ దినోత్సవం, డ్రై డే ఫ్రైడే సందర్భంగా యన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి కె. లావణ్య కుమారి వీరులపాడు మండలం పొన్నవరం గ్రామ పంచాయతీ ని సందర్శించారు . ఈ సందర్భంగా గ్రామస్తులకు డెంగ్యూ జ్వరాల తీవ్రత, వాటి అనర్థల గురించి అవగాహనా సమావేశం నిర్వహించారు .దోమలు వృద్ధి చెందకుండా వాటి నిర్మూలనకు పాటించవలసిన చర్యలను తెలియజేసారు, డెంగ్యూ వ్యాధి పై అవగాహనకు గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు, గ్రామ వీధులలో గ్రామ ప్రజలు, ఉద్యోగస్తులతో ర్యాలీ నిర్వహించారు. తదుపరి గ్రామ ప్రజలను ఉద్దేశించి డోర్ టు డోర్ చెత్త సేకరణ పై తడి చెత్త - పొడి చెత్త ఇంటి దగ్గరే వేరు చేసి క్లాప్ మిత్ర లకు ఇవ్వవలసినదిగా గ్రామస్తులకు తెలియజేశారు, గ్రామస్తులతో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సందర్శించి, అక్కడ తయారు చేసిన వర్మీ 200 గ్రా పాకెట్స్ ని గ్రామ ప్రజలకు అందచేశారు . తదుపరి స్వామిత్వ సర్వే ని క్షేత్ర స్థాయి లో %==% మ్యాప్, రోవర్ పని తీరును పరిశీలించి, ఇంటి యజమాని తో ఇంట్రాక్టు అయి వారి సందేహాలను నివృత్తి చేసారు.తదుపరి త్వరిత గతిన ఈ సర్వే పూర్తి చేయవలసిందిగా స్వామిత్వ టీం ను ఆదేశించారు. మండలం లోని పంచాయతీ కార్యదర్శులు అందరితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నవరం గ్రామ సర్పంచ్ శ్రీమతి షోడగిరి రాజశ్రీ, డిప్యూటీ మండల అధికారి శ్రీ సీతారామరాజు, కార్యదర్శి శ్రీ. %%. వీరబద్రరావు, %ూపీవీ%'%ూ%, ఆశా వర్కర్స్, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి

విశాలాంధ్ర-పెదపారు పూడి: పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం వలన కిషోరి బాలికలకు రక్తహీనత నుంచి విముక్తి కలుగుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు మండల సూపర్వైజర్ జి. అరుణకుమారి శుక్రవారం అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి అంగనవాడి 3వ కేంద్రంలో కిషోర్ వికాస్ ప్రోగ్రాం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్, తీసుకోవడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ నాగలక్ష్మి, ఏఎన్ఎం వాణి, ఆశా వర్కర్లు, వి వో ఏ లు అరుణ్ కుమారి, కిశోర్ ఈ బాలికలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌమార దశలో పోషక పదార్థాలు తీసుకోవాలి

విశాలాంధ్ర -పమిడిముక్కల: బాలికలలో రక్తహీనత రాకుండా బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి ఉషా తెలిపారు.పమిడిముక్కల సెక్టార్ పరిధిలోని పైడికొండలపాలెంలో కిశోరి బాలికల వికాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగి పిండి గోంగూర చిక్కీలు కరివేపాకు సీజనల్ ఫ్రూట్స్ ఆకుకూరలు తీసుకోవాలని నెలకోసారి డీ వార్మింగ్ తీసుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు బాల్యవివాహాలు పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ డి.శ్రావంతి, అంగన్వాడీ కార్యకర్తలు కిశోరి బాలికలు పాల్గొన్నారు.

శిల్పారామం స్థాయికి కూచిపూడిని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

విశాలాంధ్ర-కూచిపూడి: నాట్య క్షేత్రమైన కూచిపూడిని శిల్పారామం స్థాయిలో సాంస్కృతిక వాక్.సర్క్యూట్ గా కళాక్షేత్రం నుంచి అగ్రహారం చివరి వరకు తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా గ్రామ ప్రారంభంలో కళాత్మకమైన ఆర్చి నిర్మాణం చేపట్టడానికి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇదే సమయంలో గ్రామంలో గల ప్రభుత్వ ఖాళీ స్థలాలను సైతం పరిశీలించి గుర్తించినట్లు సమాచారం .కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్.సొసైటీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం వెంకటనాగచలపతిరావు (వెంకు), ఉపాధ్యక్షుడు వెంపటి సత్యప్రసాద్ లతో కలిసి ఎంపీడీవో జే విమాదేవి, తహసీల్దార్ కే మస్తాన్, డిప్యూటీ ఎంపీడీవో(ఈ .ఓ .పి. ఆర్. డి.) ఎం ఎస్ కె పరమాత్మ, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వాసుదేవరావు, కార్యదర్శి కె పుష్పనాథం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి వినోద్, జూనియర్ అసిస్టెంట్ ఏ. రామ్ ఫణీంద్ర స్థలాల పరిశీలన చేశారు.పంచాయతీరాజ్ కమిషనర్ ఆధ్వర్యంలో గత శుక్రవారం(9వ తారీకు) అమరావతిలో నిర్వహించిన సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణలోనికి తీసుకొని అమలుపై స్థానిక అధికారులు దృష్టి సారించారు. సాంప్రదాయచిత్రాలనుఅగ్రహారంలోనినాట్య గురువుల ఇంటి గోడలపై తీర్చిదిద్దేందుకు అధికారులు మండలంలోని పలుసచివాలయాలలోని సిబ్బంది గోడల కొలతలు తీశారు. సేకరించిన సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లుతెలిపారు.

విశాలాంధ్ర

మద్యం ధరల నియంత్రణపై చర్యలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తిరువూరు ఎక్సైజు డివిజన్ పరిధిలోని పలు మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయాలు సాగిస్తున్న విషయమై అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. ఇప్పటికే పలు దుకాణాల్లో ప్రతి సీసాకు రూ.10ల నుంచి రూ.20ల వరకు అధిక ధరలకు విక్రయాలు సాగిస్తున్నారు. ఈ విషయాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే ధరలు పెరిగాయని, త్వరలో నూతన ధర ముద్రితమైన సీసాలు వస్తాయని విక్రయదారులు సమాధానం ఇస్తున్నారు. మరోవైపు డివిజన్ వ్యాప్తంగా దుకాణదారులంతా ఒక్కటై బెల్టు విక్రయాలకు తెరలేపినట్లు తెలిసింది. ఇష్టానుసారం బెల్టు విక్రయాలు సాగించేందుకు అనువుగా తమకు ముందస్తుగా కొంతమొత్తం నగదు చెల్లిస్తే అధికారుల దాడులు జరగకుండా చర్యలు తీసుకుంటామని, ఎంత సరకు అవసరమైనా సరఫరా చేస్తామనే హామీలు కురిపించినట్లు తెలుస్తోంది. ఈ విషయాలపై ఎక్సైజుశాఖకు ఫిర్యాదులు అందటంతో అధికారులు దృష్టి సారించటంతోపాటు, దుకాణదారులందరికీ హెచ్చరికలు జారీ చేశారు. విక్రయాల సమయంలో ధరల వ్యత్యాసం ఉంటే ఎట్టిపరిస్థితుల్లో కేసులు నమోదు చేయటం జరుగుతుందంటూ దుకాణదారులందరికీ డివిజన్ ఎక్సైజు అధికారులు శుక్రవారం ఫోన్ ద్వారా వాయిస్ సమాచారం అందించారు.

పిడుగులతో భారీవర్షం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో శుక్రవారం తెల్లవారుజాము 1.30గంటల నుంచి ఒక్కసారిగా పిడుగులు, ఉరుములతో కూడిన భారీవర్షం కురిసింది. సుమారు మూడు గంటలపాటు ఏకబిగిన వర్షం కురవటంతోపాటు, పంట పొలాల్లో పలుచోట్ల, స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలోని ఒక చెట్టుపై పిడుగులు పడ్డాయి, మండలంలో సుమారు 45. మి.మీ.ల వర్షపాతం నమోదైనట్లు సమాచారం.

పోస్టల్ RD బుక్ పోయినది

గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం, అన్నవరపు గ్రామ కాపురస్తులు చేబ్రోడి నాగిరెడ్డి గారి భార్య **చేబ్రోడి వాసంతి** అను నేను తెలియజేయునది ఏమనగా, నా పేరిట గల పోస్టల్ RD బుక్ నెం. 020075355834 ఒరిజినల్‌ను ది.02-05-2025న అన్నవరపు నుండి పెదనందిపాడుకు జిరాక్సు నిమిత్తం వెళ్తుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల సెల్: 9121522043 నెంబరుకు తెలియజేయగలరు.

రైతులను ఆదుకోవాలి: గౌరిశెట్టి

విశాలాంధ్ర - గుడివాడ : మినుములు క్వింటాకు రూ.7,000లకు ధర పడిపోవటం వలన రైతులు, కౌలు రైతులు తీవ్ర నష్టపోతున్నారని, దళారుల చేతుల్లో దోపిడీకి గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మినుము కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేసి ధరల స్థిరీకరణ నిధి నుండి క్వింటాకు రూ. 9,000లు చొప్పున కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కామ్రేడ్ సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన జరగవలసిన సార్వత్రిక సమ్మె కొన్ని కారణాలవల్ల జూలై 9వ తేదీకి వాయిదా పడిందన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సమావేశాలు, సమీకరణలు జరిపి, ప్రచారం చేస్తూ, యధావిధిగా ఈనెల 20వ తేదీన గ్రామ సచివాలయాల్లో రైతు, కౌలు రైతు, వ్యవసాయ, వృత్తి సంఘాల సమస్యలపై అర్జీలు ఇవ్వాలని కోరారు. ఆక్వా పరిస్థితి కూడా ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. ప్రతి మండలంలో శీతల గిడ్డంగుల ఏర్పాటు చేయాలని, గత కొన్ని సంవత్సరాల నుండి డ్రైనేజీలో పూడికలు తీయకపోవటం వలన రైతాంగం వివిధ దశల్లో పంట నష్టానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే బుడమేరు, చంద్రయ్య, అయినంపూడి అండర్ డ్రైన్, గుడ్లవల్లేరు డ్రైన్‌లతో పాటు జిల్లాలోని మేజర్, మైనర్ డ్రైన్ పూడికలు తీయించాలన్నారు. గుర్రపు డెక్క, సంబంధిత పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. రాబోయే సార్వా పంటకు వరి, ఇతర పంటలకు నాణ్యమైన విత్తనాలను 75% సబ్సిడీపై రైతులకు, కౌలు రైతులకు ఇవ్వాలని గౌరిశెట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు శొంఠి ఉమామహేశ్వరరావు, బొమ్మన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కాపు సేన లీగల్ సెల్ అధ్యక్షుడిగా లంకిశెట్టి బాలాజీ బాధ్యతలు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ జై కాపు సేన రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులుగా లంకిశెట్టి బాలాజీ మంగళగిరిలో శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బసవ చినబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి కొండలరావు నియామక ఉత్తర్వులను బాలాజీకి అందజేశారు ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ కు తక్షణమే డైరెక్టర్లను నియమించాలని, పెండింగ్‌లో ఉన్న 2 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ ను కోరారు. కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ ఇస్తామన్న రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు హామీలను తక్షణమే అమలు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. కాపు పేదలకు చదువుకోవడానికి విద్యాదీవెన అందజేయాలని, ప్రతిభ కలిగిన విద్యార్థులకు విదేశీ విద్యకు రుణాలు ఏర్పాటు చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పదవులలో కాపులకు జనాభా ప్రాతిపదికపై సీట్లు కేటాయించాలని, రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన కమిటీలు, జిల్లల వారీగా మీటింగ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, తద్వారా కాపుల ఐక్యతను మరింత పెంచే దిశగా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి కొండలరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాపులు పునాది రాళ్లు అని, అన్ని పదవుల్లో కాపులకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాలకు చెందిన అధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్న అనంతరం పలు జిల్లాల కార్యవర్గ సభ్యులు బాలాజీని సన్మానించారు.

ఈసెట్ ఫలితాల్లో సాయి మేధా అద్భుత ప్రతిభ

విశాలాంధ్ర- విజయవాడ: ఈసెట్ ఫలితాల్లో సాయి మేధా విద్యార్థులు అద్భుత ప్రతిభను కనపరిచిఅత్యుత్తమ ర్యాంకులు సాధించారని చైర్మన్ జి. రమణ, విజయవాడ డైరెక్టర్ మజ్జిగ బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెట్ట దివాకర్(ఈఈఈ) 2వ ర్యాంకు, తిరగటి బాలవెంకట సురేష్ (డిఎమ్ఈ), పల్లెటి రాజశ్రీ(సీఎస్ఈ) మద్దూరి వినయ్(ఈఈఈ) 5వ ర్యాంకులు సాధించారన్నారు. కింజరాపు ప్రతాప్(ఈసీఈ) 6 వ ర్యాంకు, పాలమరశెట్టి పవన్ స్వామి(ఈఈఈ) 7వ రాంక్యూ, చిర్రి కార్తిక్(ఈఈఈ) 8వ ర్యాంకు, గురువు బాలకృష్ణ(డిఎంఈ) 10వ ర్యాంకు, మందాడి ప్రత్యూష(డిఎంఈ) 11వ ర్యాంకు, బి. యువతేజ (డిఎంఈ) 14, డి. వెంకట నరసింహామూర్తి (డిఎంఈ) 13, రుట్టాల తరుణ్ (డిఎంఈ) 17, , కె. సత్యచంద్ర(ఈఈఈ) 19, కొరివిపల్లి వంశీ(ఈఈఈ) 20, ఎం. కృష్ణసత్య(సీఎస్ఈ) 24, జి. కీర్తన(సీఎస్ఈ) 25, వై. లోకేష్(సీఎస్ఈ) 28 వ ర్యాంకు సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకమైన ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందనలు తెలియచేశారు.

మహాప్రస్థానానికి విరాళం

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని కొడాలి గ్రామంలో మన ఊరు- మన బాధ్యతలో భాగంగా కొడాలి గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు కీర్తిశేషులు తుమ్మల రాజేంద్రరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు తుమ్మల రంగారావు మహాప్రస్థానం నిర్మాణానికి రూ.8 లక్షలు విరాళం శుక్రవారం స్వచ్ఛందంగా ప్రకటించారు. అలాగే గ్రామస్తులు స్వచ్ఛందంగా ఈ మహాప్రస్థానానికి విరాళాలు అందిస్తున్నారు. ఈ మహాప్రస్థానం నిర్మించడానికి 20 లక్షల వ్యయం అవుతుందని కొడాలి గ్రామస్తులు తెలిపారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకం

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఏ పీ జెన్కో ఎం డీ శ్రీ కె.వీ.ఎన్ చక్రధర్ బాబు అన్నారు. ఫీల్డ్ విజిట్ లో భాగంగా , ట్రైనీ ఐఏఎస్ లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక విద్యుత్ సౌధలో విద్యుత్ రంగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐఏఎస్ ట్రైనీలకు ఏ పీ జెన్కో , ఏ పీ ట్రాన్స్కో , డిస్కంల పనితీరుపై ఎండీ జెన్కో అవగాహన కల్పించారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై-400087

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింద రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం. **FEDVIJ0HL0486435 & FEDVJJSTL0529052** **1.శ్రీ. గుంజా విష్ణు (రుణగ్రహీత), 2. శ్రీమతి గుంజా కీర్తి (సహ-రుణగ్రహీత)** అందరి చిరునామా: డోర్ నెం.1-139, మూలపాడు బస్టాండ్ సెంటర్, మాగల్లు, కృష్ణ, ఏపీ - 521185 ఇంకా కృష్ణా జిల్లా, నందిగామ మండలం,ఏపీ-521185, మాగల్లు గ్రామం & జీపీ, ఆర్.ఎస్.నం.604/1 పై నిర్మించిన ఇంటి వద్ద. మరియు బాబా రామ్‌దేవ్ అస్సాం టీ పవర్ అండ్ జనరల్ మర్చంట్స్ డోర్ నం.6-91, వాసవి మార్కెట్, నందిగామ (వి)(పి), రథం సెంటర్, నందిగామ- 521185 వద్ద కూడా.	కృష్ణా జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రీ, నందిగామ మండలం, మాగల్లు గ్రామంలో ఉన్న డోర్ నం.1-139లో ఆర్‌సీసీ పైకప్పు నిర్మాణాలతో ఆర్.ఎస్.నం.604/1 లో ఎసి 0.10 సెంట్లు లేదా 508.2 చదరపు గజాల విస్తీర్ణపు (మొత్తం ఎసి.2-40 సెంట్ల విస్తీర్ణంలో) స్థలం. హద్దులు: తూర్పు: కంచేటి మంగతాయారు స్థలం, దక్షిణం: తమ్మిశెట్టి శ్రీనివాసరావు స్థలం, పడమర: చెరుకుమల్లి వీరభద్రం స్థలం, ఉత్తరం: రోడ్డు.	తేదీ: 09/05/2025 తేదీ: 07/05/2025 నాటికి రూ.26,73,001/-(ఇరవై ఆరు లక్షల డెబ్బై మూడువేల ఒక్క రూపాయి మాత్రమే) ఎన్‌పీఏ తేదీ: - 06-04-2025

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్ణీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

ప్రదేశము: కృష్ణా
తేదీ : 17/05/2025

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

CHANGE OF NAME

I, Mahammad Shaheena Sulthana, D/o. Taheruddin Adil Mahammad (Old Name), R/o. D.No. 2-14, Kakulapadu (V), Bapulapadu (M), Krishna Dist., A.P. Hence, In my Passport my father's name is wrongly mentioned as Taheruddin Adil Mahammad (Old Name). His Correct name is **THAHERUDDIN ADIL MAHAMMAD** (New Name). Hereafter my father name is known & called as **THAHERUDDIN ADIL MAHAMMAD.**

Before the Honourable Court of the Debts Recovery Tribunal At Visakhapatnam
MA No. 91 of 2023 IN SA No. 79 OF 2022
BETWEEN:
Gogineni Harimitha Chowdary, D/o. Gogineni Lakshmi Narayana, Vijayawada
Applicant/Petitioner
AND :
State Bank of India, Retail Assets Central Processing Centre-II, Vijayawada and two others
Respondent/Defendant
NOTICE BY PAPER PUBLICATION TO RESPONDENT / DEFENDANT R2 and R3
To,
R-2: Lingala Praveen Kumar, S/o. Subba Rao, D.No. 4-62/1, Kotha Pet, Kesarapalli Village, Gannavaram Mandal, Krishna District.
R-3: Anne Srinivas Chowdary, S/o. Venkata Subba Rao, D.No. 2-139, Penamaluru Village, Penamaluru Mandal, Krishna Dist.
Whereas the applicant has instituted an application under section 17 of the SARFAESI ACT 2002 against you for proceedings initiated by the Respondent Bank. You are hereby summoned to appear and file COUNTER in MA NO. 91 OF 2023 IN SA NO. 79 OF 2022 before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 24-07-2025 to answered the claim
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you y file the same with list along with the counter
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.
Given under my hand and seal of the Tribunal on this 09 day of May, 2025 at Visakhapatnam.
Signature of the Officer Authorised
Debts Recovery Tribunal
Visakhapatnam

విజ్ఞాన్ అధ్యాపకుడికి డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతాప్ కుమార్ రావుల అనే అధ్యాపకుడికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'డిటెక్షన్ అండ్ ప్రివెన్షన్ ఆఫ్ వార్మ్‌హోల్ అటాక్స్ ఇన్ ఏ వెహికులర్ అడహక్ నెట్‌వర్క్' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అడ్వాన్స్ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన మాజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉప్పలపాటి శ్రీలక్ష్మి గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 4 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతాప్ కుమార్ రావులను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

వేసవి ముగిసే వరకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం వద్ద సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవిని పరిష్కరించుకొని మజ్జిగ చలివేంద్రం కొనసాగుతోంది. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు మాట్లాడారు. మందిరం వద్ద వేసవిలో గత పది సంవత్సరాల నుంచి మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఏడాది కూడా పూల తోటలకు వచ్చే రైతు కూలీలు, బాటసారులు, భక్తుల కోసం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ2 ఆవు పాలతో వచ్చిన పెరుగుతో మజ్జిగ తయారు చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. వేసవి ముగిసే వరకు ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం ప్రతినిధులు అన్నే శరత్, చల్లపల్లి కిరణ్, కోటేశ్వరరావు, జవ్వాది సుబ్బారావు పాల్గొన్నారు.

తిరంగ ర్యాలీ

విశాలాంధ్ర, తెనాలి : శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నేడు (శనివారం) సాయంత్రం 4 గంటల నుంచి తెనాలి చినరావూరు పార్కు నుంచి గాంధీచౌక్, మెయిన్‌రోడ్డు మీదుగా మున్సిపల్ బిల్డింగ్ ఎదురు ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వరకు త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగ ర్యాలీ జరుగుతుందని పార్టీ నాయకులు మీడియా సమావేశంలో తెలిపారు. గవర్నమెంటు, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, దేశపౌరులు, అన్ని మతాల నేతలు, సైనిక కుటుంబాలు, కూటమి నాయకులు, ప్రజలు అందరూ జాతీయ జెండాలతో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

యాజమాన్య మొండి వైఖరి విడనాడాలి

- నాగేశ్వరరావును రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలి
- జిల్లా రీజనల్ కార్యదర్శి విజయ్ కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి నాగేశ్వరరావును యాజమాన్యం ఏకపక్షంగా అన్యాయంగా సస్పెన్షన్ చేయటాన్ని రీజనల్ కార్యదర్శి విజయ్ కుమార్ ఖండించారు. శుక్రవారం మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట రెండవ రోజు దీక్షలను ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్, చిన్ని సత్యనారాయణలు మాట్లాడుతూ మంగళగిరి డిపో కార్యదర్శి నాగేశ్వరరావును యాజమాన్యం ఏకపక్షంగా సస్పెన్షన్ చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి విచారణ లేకుండా జరిగిన పరిస్థితులపై నిజనిర్ధారణలు లేకుండా సస్పెండ్ చేయడం దారుణమన్నారు. కండక్టర్ ఉద్యోగం చేయవలసిన వ్యక్తి కంట్రోలర్ కాని కంట్రోలర్‌గా అధికారం చలాయిస్తూ ఉద్యోగస్తులను ఇబ్బంది పెడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతో సంప్రదింపులు లేకుండా యాజమాన్యం ఏకపక్ష ధోరణితో సస్పెండ్ చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. యాజమాన్యాన్ని ఉద్యోగస్తుల గురించి ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా అని వారు ధ్వజమెత్తారు. నాగేశ్వరరావును వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేనిపక్షంలో ఇప్పటికే జిల్లాలోని ఐదు డిపోల్లో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దీక్షలు చేస్తున్నారని విధుల్లోకి తీసుకోలేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అలానే రాష్ట్రవ్యాప్తంగా కూడా దీక్షలు అన్ని డిపోల వద్ద చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. దీక్షలో జీవీస్ రావు, మంగళగిరి డిపో అధ్యక్షులు ఈ.సాంబశివరావు, టి.శ్రీదేవి, ఎంవీ రావు, ఎస్‌కే జిలాని, ఎస్.డానియల్ కూర్చున్నారు. దీక్షల్లో కూర్చున్న వారికి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు కాసిం, నాగయ్య, ధనుంజయ రెడ్డి, ఆర్‌డీ సహాయం, అసోసియేషన్ మాజీ ఉద్యోగి పీఎస్ ఎస్‌కే ప్రసాద్ తదితరులు సంఘీభావం తెలియజేశారు.

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరా నగర్ యూపీహెచ్‌సీలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హెల్త్ సెంటర్, మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష ఈ ఏడాది థీమ్‌మైన పరిశీలించండి, శుభ్రం చేయండి, మూతలు పెట్టండి అనే మూడు అంశాలతో ఏఎన్ఎంలు, ఆశాలు, హెల్త్ సెంటర్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ అనూష మాట్లాడారు. ఏడీస్ అనే పగలు కుట్టే దోమ కాటు వల్ల డెంగ్యూ సోకుతుందన్నారు. డెంగ్యూ సోకిన వారికి అధిక జ్వరం, వాంతులు, దద్దుర్లు, తలనొప్పి, కీళ్లు కండరాల నొప్పి, కళ్ళ వెనక నొప్పి, ప్లేట్ లేట్లు పడిపోయి చిగుళ్ళు, ముక్కు నుంచి రక్తం కారుట వంటి లక్షణాలు ఉంటాయన్నారు. డెంగ్యూకు గురికాకుండా ఉండటానికి ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్స్ వంటి వాటిలో నీరు నిలవకుండా ఉండకుండా చూడాలన్నారు. డెంగ్యూ లక్షణాలు కనబడితే సమీపంలోని హెల్త్ సెంటర్‌లో ప్రభుత్వం అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఏ.శ్రీమన్నారాయణ, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ దీపిక, డాక్టర్ ఆదిత్య, మలేరియా సూపర్‌వైజర్ సైదులు, హెల్త్ అసిస్టెంట్స్ వాసు, నరసింహారావు, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పెదనందిపాడు : జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాకర రావు, డాక్టర్ నందకుమార్, డాక్టర్ ప్రియంవద, సిహెచ్ఓ ఎస్ఆర్ ప్రసాదస్వామి, సిబ్బంది సుజా, రాఘవయ్య, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలి: ఎడిషనల్ డైరెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం డిఎంహెచ్ఓ అధికారి ఛాంబర్ నందు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో నమోదవుతున్న క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. క్షయ, హెచ్ఐవి కార్యక్రమాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రత్యేకంగా సమీక్షించాలని సూచించారు. మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గిందలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను చైతన్యవంతం చేయాలని స్పష్టంచేశారు. ఆరోగ్య కార్యక్రమాల లక్ష్య సాధనలో వెనుకబడిన కేంద్రాలను ప్రత్యేకంగా సమీక్షించాలని, కుష్టు వ్యాధి ద్వారా అంగవైకల్యం పొందిన వ్యాధిగ్రస్తుల డేటాను, ప్రోగ్రాం ఆఫీసర్లకు ఇచ్చి పర్యవేక్షించాలని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలలో ప్రమాదకర పరిస్థితులపై ఆశాలు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించాలన్నారు. అసంక్రమిత వ్యాధులపై జరుగుతున్న సర్వేను సకాలంలో పూర్తి చేయాలని డిఎంహెచ్ఓకు తెలిపారు. అంటువ్యాధుల నిర్మూలనకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ దాసరి శ్రీనివాసులు, డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, డాక్టర్ రోహిణి రత్నశ్రీ, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయణం, జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. లక్ష్మనాయక్, వైద్యాధికారులు డాక్టర్ జయ రామకృష్ణ, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ ప్రియాంక, డెమో ఎ. జయప్రసాద్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దర్గా

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని దేశంలోనే పేరొందిన దర్గాలలో ఒకటైన బాజీ బాబా దర్గా అభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని దర్గా కార్యనిర్వహణ అధికారి షేక్ ముక్తార్ భాష అన్నారు. దర్గా వక్ఫ్ బోర్డ్ ఆధీనంలోకి వెళ్లిన నుంచి బాబా వారి ఆదాయం పెరగడంతో పాటు పని అభివృద్ధి పనులు చేయడం జరిగిందని దర్గాకి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే ప్రత్యేక సదుపాయాలు కల్పించామన్నారు. భవిష్యత్తులో యాత్రికుల సౌకర్యార్థం వక్ఫ్ బోర్డు ఆమోదంతో ప్రత్యేక గదులు నిర్మించే ప్రతిపాదనలు చేశామని తెలియజేశారు. శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో బాబాని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు.

కోతలు విధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వ్యవసాయ అవసరాలకు తొమ్మిది గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వాల్సిందిపోయి ఏడు గంటలకు మించి ఇవ్వలేమంటూ విద్యుత్ పంపిణీ సంస్థలు చేతులెత్తేయడం దారుణమని, డిమాండ్లను తీర్చలేక కోతల విధిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జాతి వినియోగదారుల సమాఖ్య ఉపాధ్యక్షుడు డాక్టర్ చదలవాడ హరిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గర్తపురి కన్స్యూమర్ కౌన్సిల్ వారు విద్యుత్ ఛార్జీల భారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చదలవాడ హరిబాబు మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల మేరకు విద్యుత్ సమకూర్చుకునే ప్రయత్నాలు అధికారులు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యుత్ లోటు ఏర్పడితే పరిస్థితి ఏంటనే ఆలోచన కూడా లేదని ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ఏడాది మే నుంచి జూన్ వరకు విద్యుత్ డిమాండ్ భారీగా ఉంటుందని నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ వారు హెచ్చరించిన అధికారులు పట్టించకపోవడం వలన వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. నగరాలు, పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా అధికారులు విద్యుత్ కోతలు విధిస్తున్నారని, తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు సబ్ స్టేషన్ మరమ్మతులు విద్యుత్తు లైను తనిఖీ చేపడుతున్నామని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. లైన్ మరమత్తుల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా డిస్కంలు వారీగా నిత్యం పగలు మూడు గంటలు, రాత్రి రెండు గంటలు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నారని మండిపడ్డారు. ఈ సదస్సుకు జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చేకూరి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు గాయకోటి బేబీ సరోజిని, మునిపల్లె కవిత మాట్లాడారు.

సీపీఐ తంగెడ కార్యదర్శిగా సలాం

విశాలాంధ్ర-దాచేపల్లి: కృష్ణానదీ తీరానున్న తంగెడ సీపీఐ శాఖ కార్యదర్శిగా షేక్ సలాం ఎంపిక య్యారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ సభ్యుల సమావేశం జరి గింది. అందులో నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగానే సభ్యులుగా షేక్ పైదా, షేక్ మౌలాలీ, షేక్ సలాం, షేక్ హుస్సేన్ బీ, షేక్ జైతూన్ తదితరులు నియమితులయ్యారు.

సీపీఐ కాలనీ కార్యదర్శిగా చెన్నుబోయిన

విశాలాంధ్ర-దాచేపల్లి: నడికుడిలోని రెండో పారిశ్రామికవాడకు అవతలి వైపునున్న సీపీఐ కాలనీ శాఖ పార్టీ కార్యదర్శిగా చెన్నుబోయిన రమణమ్మ, సహాయ కార్యదర్శిగా షేక్ చిన్న పైదా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ శ్రేణులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగానే కార్యవర్గ సభ్యులుగా బొమ్ముకంటి సైదమ్మ, షేక్ బేగం, కొమరగిరి అంకమ్మ, సయ్యద్ పైదా, బత్తుల అంకమ్మ, గువ్వల చంద్రయ్య, షేక్ ఇమాంబీ నియమితులయ్యారు.

కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-దాచేపల్లి: మోడల్ జూనియరు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు గాను ఈ నెల 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 160 సీట్లకు గాను వచ్చే నెల్లో అడ్మిషన్లు జరుగుతాయని చెప్పారు. దాని కోసం ముందుగా దరఖాస్తు చేసుకోవాలని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను కోరారు.

బాల పార్లమెంటు నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర-పెదకూరపాడు: గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో క్రోసూరు మండల పరిధిలోని బయ్యవరం గ్రామ సచివాలయంలో స్వచ్ఛంద కార్యకర్తలకు బాలల సంరక్షణ కమిటీ సభ్యులకు బాలల పార్లమెంటుపై అవగాహన సదస్సు నిర్వహించారు , ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాశమ్మ అధ్యక్షత వహించారు ,గుడ్ షెఫర్డ్ సంస్థ ప్రతినిధి లక్ష్మణ్ బాల పార్లమెంటు యొక్క ఆవశ్యత గురించి వివరించారు , సుపీరియర్, డైరెక్టర్ సిస్టర్ విన్సరిని మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత చెడు మార్గంలో నడుస్తున్నారని, వారిని మంచి మార్గంలో నడిపించి వారికి బంగారు భవిష్యత్తు అందించవలసిన అవసరం మనందరి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి బత్తుల బాబు, సచివాలయం మహిళా పోలీస్ నాగశౌర్యులు, పవన్ కుమార్, గ్రామ పెద్దలు నారాయణ , ఉప సర్పంచ్ తదితర పెద్దలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 138 మంది విద్యార్థుల హాజరు..

విశాలాంధ్ర - దాచేపల్లి : ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో భాగంగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం భౌతిక శాస్త్రం, అర్థ శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. దీనిలో భాగంగానే 146 మంది విద్యార్థులకు గాను 138 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ బొబ్బిలి వెంకటేశ్వర్లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసరు మేఘావతు శివానాయక్ తెలిపారు.

దేశ సత్తా ప్రపంచానికి చాటిన ఆపరేషన్ సిందూర్: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సైనిక బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ భారతదేశం సత్తా ను ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు అన్నారు. భారత సైనిక శక్తి, సంకల్పానికి నిదర్శనంగా నిలిచిన ఆపరేషన్‌లో సైన్యం ధైర్యసాహసాలు, లక్ష్యాల్ని తుత్తునియలు చేసిన సాంకేతి కతలపై అంతా ఆశ్చర్యపోయి చూస్తు న్నారన్నారు. కశ్మీ ర్‌లో అమాయకు లను బలితీసుకున్న ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ విజయ వంతం చేసిన త్రివిధ దళాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ మేరకు సైనికులను అభినందిస్తూ శుక్రవారం వినుకొండలో భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ సమైక్యత, సమగ్రతను చాటేలా గీతాలు ఆలపించారు. భారత్ మాతాకీ జై, జైహింద్, వందేమాతరం వంటి నినాదాలు అంతటా మార్మోగాయి. ఈ సందర్భంగా మాట్లాడి న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు శత్రుదేశంపై ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడిన వీరజ వాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. ఈ పోరాటంలో అమరుడైన వీరజవాన్ మురళీనాయక్‌కు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. మురళీనాయక్ కుటుంబానికి సీఎం చంద్రబాబు, ప్రభుత్వం కూడా అండగా నిలబడిందని, రూ.50 లక్షల నగదుతో పాటు 5 ఎకరాల భూమి ప్రకటించారన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆపరేషన్ సిందూర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి దేశానికి అండగా నిలబడ్డారన్నారు. 145 కోట్ల మంది భారత జాతి.. హిందూ, ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీలు కుల, మతాలకు అతీతంగా తామంతా ఒక్కటేనని సమైక్యతను చాటి చెప్పారన్నారు. ఈ తిరంగా యాత్ర జాతీయ ఐక్యత చిహ్నమని, అన్నివర్గాల ప్రజల్ని ఒక్కతాటి పైకి తెచ్చి, సైన్యానికి గౌరవ వందనం, దేశభక్తిని బలోపేతం చేసే ప్రయత్నమని చెప్పారు. ఇకపై ఉగ్రవాదులు దేశంవైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా ఆపరేషన్ సిందూర్ నిర్వహించారని, ఈ పోరాటం భవిష్యత్తులో కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుతో పాటు జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఎన్ శ్రీనివాసరావు, కె. నాగ శ్రీను, పెమ్మసాని నాగేశ్వరరావు, వీరయ్య, ప్రశాంత్, షకీలా, మెప్మా సిబ్బంది, విద్యార్థులు, యువత, కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రదర్శన శివయ్య స్తూపం, కారంపూడి రోడ్డు, సురేష్ మహల్ రోడ్డు మీదుగా సాగింది.

రైతు మృతదేహానికి పిన్నెల్లి నివాళి

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన రైతు కుప్పాల అయ్యప్పరెడ్డి అప్పుల బాధ తాళ్ళలేక ఆత్మహత్య చేసుకున్నాడు. మృతి సమాచారం అందుకున్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అయ్యప్పరెడ్డి పార్థివ దేహాన్ని శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు.రైతులు ఆరుగాలాలపాటు శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం బాధాకరమని అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం..

విశాలాంధ్ర - దాచేపల్లి : యరపతినేని క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి పలు జట్ల క్రీడాకారులు వచ్చారు. ఈ పోటీలను టీడీపీ శ్రేణులు ప్రారంభించారు.

విద్యుత్ అధికారుల దాడులు

విశాలాంధ్ర - పిడుగురాళ్ల: అక్రమ విద్యుత్ వాడకం దారులపై విజిలెన్స్ అధికారులు ఆడుసు నిర్వహించి కేతుల నమోదు చేసినట్లు మాచర్ల విద్యుత్ ఈ.ఈ ఎన్ సింగయ్య తెలిపారు. మండల పరిధిలో శుక్రవారం విజిలెన్స్ అధికారులతోపాటు స్థానిక అధికారులు బృందంగా తనిఖీలలో పాల్గొన్నారు. అందులో భాగంగా 22 డీటీ కేసులలో రూ.44000, 32 అడిషనల్ లోడ్ కు గాను రూ.126000లు, 8 మాల్ ప్రాక్టీస్ కేసులకు రూ.24000, మొత్తంగా 66 కేసులలో రూ.294000 అపరాధ రుసుము వేశామన్నారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఈఈ సిహెచ్.వెంకటేశ్వర రావు, ఎన్ ఎం.ప్రసాద్, డిఇఇ కె.రవి కుమార్,, ఎం సతీష్ కుమార్, యు శివ శంకర్, ఎఇఎస్ కె కోటేశ్వరరావు మరియు మాచర్ల డివిజన్ ఆపరేషన్ ఈఈ ఎన్. సింగయ్య, పిడుగురాళ్ల డి.ఎ.ఇ బి. నాగ సురేష్ బాబు, పిడుగురాళ్ల రూరల్ మండలం ఏఈఈ లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గృహ వినియోగదారులకు సబ్సిడీలు

ఈ సందర్భంగా మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ సింగయ్య మాట్లాడుతూ అనధికార లోడు క్రమబద్ధీకరణ కింద గృహ విద్యుత్ వినియోగదారులు 50 శాతం సబ్సిడీతో క్రమబద్ధీకరించు కోవచ్చన్నారు.

యడ్లపాడులో దొంగల హల్ చల్

విశాలాంధ్ర-యడ్లపాడు: మండల కేంద్రమైన యడ్లపాడులో గురువారం రాత్రి ఒక ఇంట్లో చోరీ, మరో ఇంట చోరీకి యత్నం జరగడం తో గ్రామ స్థులు ఉలిక్కిపడ్డారు. బాధితుల వివ రాలు, పోలీసుల ప్రాథమిక విచారణ ఆధారంగా ఈ ఘటన గురువారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో చోటు చేసుకున్నట్లు గుర్తించారు .గ్రామానికి చెందిన నరవర్యా హనుమాన్ సింగ్ తన వృత్తి నిమిత్తం వాహన డ్రైవర్‌గా వెళ్లి అర్ధరాత్రి ఇంటికి ఇంటికివచ్చి చూసి తాళం పగులగొట్టి దొంగలు ఇంట్లోని రూ.20 వేల నగదు, 50 తులాల వెండి ఆభరణాలు, 9 గ్రాముల బంగా రు ఆభరణాలు, పిల్లల ఉంగరాలు, చెవి దిద్దులు వంటి విలువైన వస్తువులను అపహరించినట్లు గుర్తిం చారు. ఇదే ఇంటి ఎదురుగా వున్న దండా ప్రమీల ఇంటి లో కూడా తాళం పగలగొట్టి , అక్కడ విలువైన వస్తువులు కనిపించకపోవడంతో దొంగ లు అక్కడి నుంచి వెళ్లిపోయినట్టు అను మానిస్తున్నారు. ప్రస్తుతం ప్రమీల ఇంటి వారు గ్రామంలో లేనందున నిర్ధారించవలసి వున్నది. సమాచా రాన్ని అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలను సేకరి స్తున్నారు. ప్రొఫెషనల్ దుండగులు అయి వుండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

వినతులు అందుకున్న చదలవాడ

విశాలాంధ్ర-నరసరావుపేట: నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా వేదిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజల వద్ద వారి సమస్యల వినతి పత్రాలను తీసుకున్నారు. పలు సమస్యల పై అధికారులతో చర్చించారు .ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు పాల్గొన్నారు,

31 కౌలు రైతు కార్డు నమోదుకు ఆఖరి తేదీ

విశాలాంధ్ర-దుర్గి: కౌలు రైతు కార్డు నమోదుకు ఈనెల 31 ఆఖరి తేదీ అని మండల వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి తెలిపారు. కావున మండలములోని కౌలుకు పొలం సాగు చేస్తున్న కౌలు రైతులు అందరూ కూడా కౌలు కార్డుల కొరకు సంబంధిత ఆయా గ్రామ రెవెన్యూ అధికారి(విఆర్వో),రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కె) సిబ్బందిని సంప్రదించాలని కోరారు. కౌలు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

ఆసుపత్రిలో మహిళ మృతి అవాస్తవం

విశాలాంధ్ర - దాచేపల్లి : ఆపరేషన్ వికటించి మహిళ మృతి చెందిన విషయం అవాస్తమని వైద్యులు తెలిపారు. మా దగ్గర ఆమెకు ఆపరేషన్ జరుగలేదన్నారు. గుంటూరులో చనిపోయిందని, అయితే మాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. మృతురాలి కుటుంబానికి, మాకు ఎటువంటి రాజీయే జరుగలేదన్నారు. మేము రూ 2.5 లక్షల నష్ట పరిహారం ఇవ్వలేదని, అటువంటి ప్రతిపాదన కూడా ఏదీ మా దగ్గరకు రాలేదన్నారు. వీటితో పాటు ఆసుపత్రిపై వచ్చిన ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదన్నారు. అవన్నీ అవాస్తవాలని, కట్టుకథలని కొట్టిపారేశారు.

కిశోర వికాసంపై అవగాహన

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండలం పరిధిలోని పాడిబండ్ల గ్రామంలో వికాసం సీజన్ ఫోర్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. సూపర్వైజర్ మున్ని బాలికలకు హక్కులు, జీవన నైపుణ్యాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

పట్టణ సీపీఐ కార్యదర్శిగా పిచ్చయ్య

విశాలాంధ్ర-గురజాల: భారత కమ్యూనిస్టు పార్టీ గురజాల పట్టణ కార్యదర్శిగా పట్టణానికి చెందిన అన్నపురెడ్డి పిచ్చయ్య మరోసారి నియమితులయ్యారు. ఇప్పటివరకు పట్టణ కార్యదర్శిగా ఉన్న అన్నపురెడ్డి పిచ్చయ్యని మరోసారి అదే పదవిలో కొనసాగిస్తున్నట్లు నియోజకవర్గ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్ పనులు త్వరగా ప్రారంభించాలి : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు ఛానల్ విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలి. అలాగే భూసేకరణ సర్వే పనులతో పాటు త్వరితగతన పనులను ప్రారంభించాలని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక తన క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో జరిగిన సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు ఛానల్ అభివృద్ధి పనులలో భాగంగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు తగ్గట్టుగా పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో త్వరితగతిన విస్తరణ భూసేకరణ పనులను త్వరగా ప్రారంభించాలని పెమ్మసాని అధికారులకు స్పష్టం చేశారు. నాలుగు గ్రామాల్లో భూ సేకరణ నిర్వహించాలని సర్వే పనులను కాంట్రాక్టు సంస్థ చేపట్టాలని అధికారులకు ఆయన తెలియజేశారు ప్రభుత్వానికి అందించాల్సిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపాలని, అభివృద్ధి పనులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షణగా మే పుష్పం

విశాలాంధ్ర-దుగ్గిరాల : గ్రామంలో పాస్టర్ మందేపూడి ఐజయ్య ఇంట్లో మే పుష్పం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చెట్టు మే నెలలో వర్షాలకు పూలు పూస్తాయి. మళ్లీ ఎండిపోయి మళ్లీ వచ్చే సంవత్సరం మే నెల లోనే మళ్లీ పూలు పూస్తాయని పాస్టర్ ఐజయ్య తెలిపారు. ఈ పూలను చూసి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జర్నలిస్టులకు సత్కారం

విశాలాంధ్ర-మంగళగిరి: ఏపీ రాష్ట్ర జై కాపు సేన సమావేశం అల్పా హోటల్ ఎదుట గల జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ పూర్వపు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. సమావేశంలో ఇద్దరు జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుగా విశేష సేవలందిస్తున్న నాయుడు నాగరాజు, ఇటీవల సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న బత్తుల సాంబశివరావు (సాంబ) లకు శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాయుడు నాగరాజు జర్నలిస్టుగా, సామాజిక కార్యకర్తగా సమాజాభివృద్ధిలో విశేషమైన కృషి చేశారని అన్నారు. జర్నలిస్ట్ బత్తుల సాంబశివరావు ప్రజా సమస్యలపై తన దైన శైలిలో స్పందిస్తూ, కథనాలు ప్రచురించి వాటి పరిష్కారానికి బాటలు వేశారని తెలిపారు. వీరిరువురు కాపు సామాజిక వర్గానికి చెందినవారు కావడం తమకు సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ప్రయోజనకరమైన మరిన్ని కథనాలు ప్రచురించడంతో పాటు మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జై కాపు సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బసవ చిన్నబాబు, ఏపీ జై కాపు సేన రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్న బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల శెట్టి కొండలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మెట వెంకన్న బాబు, చిట్టూరి రవీందర్, మేడేపల్లి కనక రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మొహమాటం అనిల్ బాబు, లీగల్ సెల్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎడ్లపల్లి దానారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు అన్నదాసు శ్రీనివాసరావు, జిల్లా యువజన అధ్యక్షులు సోమరాజు సాంబశివరావు, గుంటూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వామన పల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సెల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. రికవరీ చేసిన సుమారు రూ.60 లక్షల విలువైన 300 సెల్ ఫోన్‌లను జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సతీష్ కుమార్ శుక్రవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా సెల్ ఫోన్ నుంచి చేస్తున్న ఈ రోజుల్లో సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఏదైనా అనుమానిత/బెదిరింపు కాల్స్ వస్తే దగ్గరలోని పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.

సెల్ ఫోన్‌లు పోగొట్టుకున్న వెంటనే అవి దుర్వినియోగం కాకుండా 1930 జాతీయ సైబర్ క్రైమ్ సహాయత నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. సెల్‌ఫోన్‌లు రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో కృషి చేసిన ఐటీ కోర్ సీఐ నిస్సార్ భాష, హెడ్ కానిస్టేబుల్ కిషోర్, కానిస్టేబుళ్ళు శ్రీధర్, మానస, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ కరీముల్లాలను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఏఆర్) ఏ.హనుమంతు, ఎస్సై సీఐ అలహరి శ్రీనివాస్, ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నూరు : 23వ వార్డు అంబేద్కర్ కాలనీ ప్రాథమిక వైద్యశాల వద్ద శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ ప్రదర్శన జరిగింది. ఈ ర్యాలీలో డెంగ్యూ లక్షణాలు డెంగ్యూ వ్యాధి వల్ల కలిగే అనర్ధాలు దోమల నివారణ అవగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిరోధిద్దాం అని ప్రతిజ్ఞ చేశారు. ప్రాథమిక వైద్యశాల డాక్టర్ హరిణి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించి దోమల నివారణకు దోహదపడాలని సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. దోమలు కాటుకు దోమతెరలు తప్పనిసరిగా వాడాలని, ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలని సూచించారు.

CHILAKALURIPET MUNICIPALITY

ROC.No : 370/Works/2022/E1 **Date : 16-05-2025**

E-Procurement Notice

I
1. Number of Works : 34
2. Estimate Contract Value : Rs. 2,76,91,517/-
3. Name of Work : Construction of CC drains, Providing, laying CC road, Development of Burial grounds, Construction of Fish market at various places in Chilakaluripet Municipality
4. Bid Document Downloading Starting Date : 17-05-2025 11.00 AM
5. Last Date and time for receipt of Bids : 31-05-2025 4.00 PM
6. Opening date and time : 31-05-2025 4.30 PM

II
1. Number of Works : 5
2. Estimate Contract Value : Rs. 20,83,658/-
3. Name of Work : Supply of Electrical materials, valves and CID joints for maintenance of street lighting and water supply and repairs to push carts in Chilakaluripet Municipality
4. Bid Document Downloading Starting Date : 17-05-2025 11.00 AM
5. Last Date and time for receipt of Bids : 26-05-2025 4.00 PM
6. Opening date and time : 26-05-2025 4.30 PM
7. Name and Address of the Office : Sri.P.Srihari Babu, Commissioner, Chilakaluripet Municipality

Ph : 08647- 253994, 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner
Chilakaluripet Municipality

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు :- **శ్రీమతి ఎస్‌కే షంషాద్ భర్త షేక్ గౌస్ (రుణగ్రహీత), (2) శ్రీమతి షేక్ సానియా తండ్రి షేక్ గౌస్ (సహ-రుణగ్రహీత)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి రుణఖాతా **FEDVJJ0HL0528045** నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి తేదీ: **14.10.2024 నాటికి రూ.26,60,913/- (ఇరవై ఆరు లక్షల అరవైవేల తొమ్మిది వందల పదమూడు రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **16.01.2024** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **మే 15, 2025** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, రుణఖాతా **FEDVJJ0HL0528045** నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి తేదీ: **14.10.2024 నాటికి రూ.26,60,913/- (ఇరవై ఆరు లక్షల అరవైవేల తొమ్మిది వందల పదమూడు రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-1తనఖా పెట్టిన ఆస్తి వివరాలు: గుంటూరు రెవెన్యూ జిల్లా, నల్లపాడు సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధిలోని గుంటూరు మునిసిపాలిటీ ప్రాంతం, అంకిరెడ్డి పాలెం గ్రామంలోని 2477 చదరపు గజాలు లేదా 2071.087 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం మొత్తంగా. ప్లాట్ నెం.1 సరిహద్దులు: తూర్పు: జి. శ్రీనివాసరావు ఆస్తిలో కొంత భాగం మరియు వాగు పోరంబోకు ఆస్తిలో కొంత భాగం-197.5 అడుగులు, దక్షిణం: ఇతరుల ఆస్తి-131.9 అడుగులు. తిరిగి తూర్పు : మన్నవ నాగేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి-17.6 అడుగులు, తిరిగి దక్షిణం: ఆకుల కోటేశ్వరరావు ఆస్తి మరియు ప్లాట్ నెం.116-60.6 అడుగులు. పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు-47.9 అడుగులు, ఉత్తరం: తాటికొండ ఉమాశంకర్ ప్లాట్ నెం.2 ఆస్తి-60.0 అడుగులు తిరిగి పడమర: ప్లాట్ నెం.2,3,4,5,6 యొక్క కొంత ఆస్తి-145.2 అడుగులు, తిరిగి ఉత్తరం:ఇతరుల ఆస్తి-65.8 అడుగులు. ఈ సరిహద్దుల పరిధిలో 2477 చదరపు గజాలు లేదా 2071.087 చదరపు మీటర్లు. ఇందులో అవిభక్త భూమి వాటా 45.04 చదరపు గజాలు లేదా 37.65 చదరపు మీటర్ల స్థలం. **షెడ్యూల్-బి:** పైన షెడ్యూల్-ఎలో చూపిన మొత్తం స్థలంలో నిర్మితమవుతున్న పల్లవి సుధా హైట్స్ నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నెం.501 (డబుల్ బెడ్ రూమ్), అసెస్‌మెంట్ నెం.1021153296, సమీప డి.నెం.1-18. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్ & ఖాళీ స్థలం దక్షిణం: ఖాళీ స్థలం, పడమర: ఖాళీ స్థలం, ఉత్తరం: ఖాళీ స్థలం. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని ఉపకరణాలు, అటాచ్డ్ లెట్రిన్, బాత్రూమ్‌లు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.1113204002337, అపార్ట్‌మెంట్‌లో అందించిన అన్ని సౌకర్యాలు డ్రైనేజ్ కనెక్షన్, లిఫ్ట్, నీరు, కామన్ స్టెప్స్, కామన్ సౌకర్యాలలో డిపాజిట్ మరియు ఉమ్మడి హక్కులతో 1000 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో "పల్లవి సుధా హైట్స్"లో 4వ అంతస్తులో (డబుల్ బెడ్ రూమ్) ఫ్లాట్ నెం.501. ఎ&బి షెడ్యూల్స్‌లో అన్ని అనుభవ హక్కులతో షరతులకు లోబడి విక్రేత అన్ని సదుపాయాల యుటిలిటీ మరియు మరమ్మత్తు ఛార్జీల ఖర్చును భరించాలి. **శ్రీమతి ఎస్కే షంషాద్ సొంత ఆస్తి**

ప్రదేశము : గుంటూరు
తేదీ : 15-05-2025

సం/- (అధీకృత అధికారి)
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడకూడదు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వాతావరణ శాఖ సూచనల మేరకు రాబోవు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగరంలో ప్రజలు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. తెల్లవారుజామున కురిసిన వర్షానికి నగరంలో విరిగిన చెట్లు, హోర్డింగ్స్‌ను తొలగించడం, నీరు నిలిచిన ప్రాంతాల్లో బెయిల్ అవుట్‌ను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. నగరంలోని మూడు వంతెనలు, అరండల్‌పేట, అమరావతి రోడ్, విద్యానగర్ మెయిన్ రోడ్, మారుతినగర్, కంకరగుంట ఆర్‌యూబీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షం వలన ప్రజలకు ఏ సమస్య తలెత్తకుండా జీఎంసీ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు, చెట్లు విరిగి ట్రాఫిక్‌కి అడ్డుగా ఉన్నా, వర్షం నీరు నిలిచినా తక్షణం జీఎంసీ కాల్ సెంటర్ 0863-23451 03, 104, 105 నంబర్లకు కాల్ చేస్తే సత్వర చర్యలు తీసుకుంటా మన్నారు. సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఈఈ సుంద రామిరెడ్డి, డీఈఈ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK MUNTAZ (New Name),** W/o.Shaik Amin previously called **SHAIK ASHA BHANU (Old Name),** resident of Pragathi Nagar, 16th Line, Near Janda Chettu, Guntur-522001. Andhra Pradesh. Now Changed my name from **SHAIK ASHA BHANU (Old Name)** to **SHAIK MUNTAZ (New Name).** Henceforth I am being called as **SHAIK MUNTAZ (New Name)** for all purposes.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

స్వాధీనత ప్రకటన

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు :- **ఎం/ఎస్. అలేఖ్య రైస్ ట్రేడర్స్ (రుణగ్రహీత)** దాని **యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ ఎం.వీరాంజనేయులు తండ్రి మొగిలిచర్ల రత్తయ్య(సహ-రుణగ్రహీత) శ్రీమతి మొగిలిచెర్ల భూలక్ష్మి తండ్రి** రామయోగి ఎలసాగరపు **(సహ-రుణగ్రహీత, తనఖాదారు)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి రుణఖాతా **FEDASGSTL0500484** నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి తేదీ: **24.04.2024 నాటికి రూ. 24,49,929.00/- (ఇరవై నాలుగు లక్షల నలభై తొమ్మిదివేల తొమ్మిదివందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **30.04.2024** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **15-05-2025** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, రుణఖాతా **FEDASGSTL0500484** నందు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి తేదీ: **24.04.2024 నాటికి రూ. 24,49,929.00/- (ఇరవై నాలుగు లక్షల నలభై తొమ్మిదివేల తొమ్మిదివందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

షెడ్యూల్-1
తనఖా పెట్టిన ఆస్తి వివరాలు

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు ఉపజిల్లా, యనమదల గ్రామ పంచాయితీ ప్రాంతం, యనమదల గ్రామం డి.నం.683/బి:- అంశం నెం.1: 200 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని అనుభవ హక్కులతో 530 చదరపు అడుగులు ప్లింత్ ఏరియా మరియు 279 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో ఎ.సి.సి. పైకప్పు షెడ్‌తో పాటు డి.నం.4-103 ఆధారంగా అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో గల ఆర్‌సిసి ఇంటితో ఉన్న ఆస్తి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: కట్టార్తి నాగరాజు స్థలం దక్షిణం: దాత/మొగిలిచర్ల రత్తయ్య మిగిలిన ఇంటి స్థలం పశ్చిమం: దాత/మొగిలిచర్ల రత్తయ్య యొక్క మిగిలిన స్థలం కొంత వరకు మరియు కొంత విస్తీర్ణం 2వ అంశం స్థలం. ఉత్తరం: వరికల్లు సుబ్బారావు స్థలం. ఐటమ్ నెం.2 : దగ్గరి డోర్ నం.4-103తో 47 చ.గ.ల విస్తీర్ణపు స్థలం. సరిహద్దులు: తూర్పు: ఐటెమ్ నం.1 స్థలం. దక్షిణం: దాత /మొగిలిచర్ల రత్తయ్య యొక్క మిగిలిన స్థలం పశ్చిమం: దాత /మొగిలిచర్ల రత్తయ్య యొక్క మిగిలిన స్థలం ఉత్తరం: పంచాయతీ బజార్ మళ్లీ తూర్పు: దేవర గుడి, మళ్లీ ఉత్తరం: దేవర గుడి

ప్రదేశము : గుంటూరు
తేదీ : 15-05-2025

సం/- (అధీకృత అధికారి)
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

పల్లెనిద్ర చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర నిర్వహించారు ఈ కార్యక్రమనికి నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొని అలవాల గ్రామంలో పర్యటించారు. ప్రజల నుండి గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామంలోని ప్రజలకు వివరించారు. పార్టీ నాయకులతో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రజా వేదిక పల్లెనిద్ర కార్యక్రమలు చేస్తున్నామని పట్టణంలో ప్రతి రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అనంతరం గ్రామంలో పల్లెనిద్ర చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

శివయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని మల్లేశ్వరస్వామిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ మధుసూదనరావు దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. జస్టిస్ బీఆర్ మధుసూదనరావు దంపతులకు ఆలయ అధికారులు సాదర స్వాగతము పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి దంపతులు రాహు కేతు పూజలలో పాల్గొన్నారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు అష్టోత్తరం ప్రత్యేక పూజలు అనంతరము నిత్య కళ్యాణ మండపంలో ఆలయ అర్చక స్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేయగా శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు, శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు.

పశువుల దాణ, పశుగ్రాస విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర- కారంపూడి: మండలంలోని పశు వైద్యశాలల్లో శుక్రవారం పశువుల దాణ. పశుగ్రాస విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి , నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో కారంపూడి ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె. కాంతారావు, పిడుగురాళ్ల సహాయ సంచాలకులు డాక్టర్ మోహన్ రెడ్డి, కారంపూడి ఇంచార్జ్ పశువైద్యులు డాక్టర్ డి. దిలీప్ గారు, గుంటూరు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు, కారంపూడి పశు వైద్య అంబులెన్స్ డాక్టర్ రాగిడి శివ, పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, నాయకులు పంగులూరు అంజయ్య, పంగులూరి పుల్లయ్య, సరస్వతి బాలునాయక్, కటికల బాలకృష్ణ, ఉన్నం లక్ష్మీనారాయణ, శెట్టి హనుమంతరావు, చప్పిడి రాము, గోళ్ళ సురేష్ యాదవ్, కర్ల సైదారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది టన్నుల పశువుల దాణాను 50శాతం సబ్సిడీపై పాడి రైతులకు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించాలి

షేక్ హుస్సేన్

విశాలాంధ్ర - దాచేపల్లి : పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ వాటి యాజమాన్యాలను కోరారు. శుక్రవారం తంగెడ, నడికుడిలోని సీపీఐ కాలనీల్లో పార్టీ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు చోట్ల వేర్వేరుగా ఏర్పాటు చేసిన సభలకు పార్టీ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన షేక్ హుస్సేన్ మాట్లాడుతూ నెలకు రూ 26 వేల చొప్పున కనీస వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోవాలని, కాంట్రాక్టీకరణ, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి వారందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మికులను కట్టుబానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోటారు వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలని, ఈపీఎస్, కనీస పెన్షన్లు రూ 9 వేలు చేయాలని, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు, కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గుంటూరు పట్టణం లాలాపేటలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రం నందు డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తులపై అవగాహన కల్పించే నిమిత్తం శుక్రవారం తలపెట్టిన ర్యాలీని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కొర్ర విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న సభ్యులు ప్లకార్డు చేతబూని దోమల నివారణ చర్యలపై నినాదాలు ఇస్తూ యాదవ హైస్కూల్ వరకు ర్యాలీగా వెళ్ళి తిరిగి లాలాపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు. ఈ ర్యాలీలో స్థానిక కార్పొరేటర్ మీరావలి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయణం, వైద్యాధికారులు డాక్టర్ ఫిర్దోస్ అహ్మద్, డాక్టర్ అజీమా ఖాతున్, ఏఎంఓ రాజు నాయక్, సబ్ యూనిట్ ఆఫీసర్లు ఘంటసాల శ్రీనివాసరావు, నరేంద్ర బాబు, ప్రశాంత్, డిప్యూటీ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణ అధికారి శివ గణేష్, హెల్త్ ఎడ్యుకేటర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి: రాము

విశాలాంధ్ర-ఈపూరు: రైతుల వద్ద ఉన్న పొగాకు ను కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారంమండలంలోని ఊడిజర్ల, యర్రబాలెం, నల్లగొండ తండా, ఊడిజర్ల ఎస్సీ కాలనీ తదితర గ్రామాల రైతులుతో ఆయన మాట్లాడారు. జీపీఐ కంపెనీ ద్వారా బాండ్లు పొంది పొగాకు సాగుచేసారని పంట చేతికొచ్చి, ఆకు చెక్కులు తొక్కి మూడు నెలలయినా ఇంతవరకు ప్రాసెసింగ్ కు అనుమతించలేదని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ఉలవలపూడి రాము మాట్లాడుతూ రైతులు పెట్టుబడులుట్టి, ఆరుగాలం కష్టపడి పండించిన పొగాకు పంట మూడు నెలలైనా అమ్ముడు పోకపోవడంతో రైతులకు అప్పుల వాళ్ళ వత్తిడి ఎక్కువైందన్నారు. . పంట అమ్ముడుపోకపోవడంతో బ్యాంకు అప్పులు, ఎరువులు పురుగు మందులు పెట్టుబడులకు తెచ్చిన అప్పులు, కౌలు చెల్లించడానికి రైతుల చేతిలో చిల్లి గవ్వ లేదని తమ పంటను ప్రాసెసింగ్ కు తీసుకుని వెళ్లాలని రైతులు కంపెనీ చుట్టూ తిరుగుతున్నా, కంపెనీ వాళ్ళు రేపు మాపు అంటూ, షెడ్డులు ఖాళీ లేవంటూ తిప్పుతున్నారని వెల్లడించారు. చెక్కులు తొక్కిన పొగాకు నెలల తరబడి ఇళ్ళవద్ద ఉంచుకోవడం వల్ల వడగాల్పులకు, తొలకరి వర్షాలకు పొగాకు నాణ్యత దెబ్బతినతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వెల్లడించారు. .రైతుల ఆర్థిక ఇబ్బందులను అవకాశంగా తీసుకుని కంపెనీకి చెందిన కొంతమంది సిబ్బంది.. రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పొగాకు కొనుక్కుని ఎక్కువ ధరకు అమ్ముకుని..అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి రైతుల పొగాకు వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో రైతులు మహిళా రైతులు పాల్గొన్నారు.

తాడివలస వెంకటపెద్దిరాజుకు నివాళి

విశాలాంధ్ర-తెనాలి : కళ కళ కోసం కాదు ప్రజ కోసం అనే నినాదంతో కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తెనాలి శాఖల ద్వారా వందలాది ప్రదర్శనలకు సంగీత సహకారమందించిన తాడివలస వెంకటపెద్దిరాజుకు నివాళులని వక్తలు జోహోర్లర్పించారు. పెద్దిరాజు జోహోర్లంటూ నినాదాలు మార్మోగాయి. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో శుక్రవారం అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ఇస్కఫ్ల సంయుక్త ఆధ్వర్యంలో పెద్దిరాజు సంతాప సభ జరిగింది. సభకు నటుడు, దర్శకుడు, గాయకుడు, అ.క.స. నిర్వాహకులు బెల్లంకొండ వెంకట్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తాము హైదరాబాద్, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు తదితర పట్టణాలలో ప్రదర్శించి నాటికలకు తన సంగీత కీబోర్డు ద్వారా సహకార మందించారన్నారు. ఉత్తమ సంగీత దర్శకునిగా కూడా బహుమతులందుకున్నారని చెప్పారు. అరసం జిల్లా ఉపాధ్యక్షుడు కనపర్తి బెన్హర్ మాట్లాడుతూ టి.రామారావు బ్యాండు గ్రూపు నిర్వాహకునిగా రాష్ట్ర, రాష్ట్రేతరంగా వివాహాలకు, ప్రదర్శనలకు తన ట్రూపు ద్వారా ప్రదర్శనలిచ్చిన సంగీత దర్శకుడు పెద్దిరాజు అన్నారు. సంగీత దర్శకునిగానే గాక పోస్టర్, రాజకీయగయోపాఖ్యానం, ఎవరు దొంగ, నాటికల్లో పలుపాత్రలు వహించి నటునిగా కూడా పేరు ప్రఖ్యాతలు అందుకున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన కళాజాత కార్యక్రమాల్లో కూడా పాల్గొన్న సమాజసేవకులన్నారు. సభలో తబలా నాగప్రసాద్, సంగీత కళాకారులు విజయసారధి, ఎస్.కె.సుభాని, అలపర్తి వెంకటేశ్వరరావు, టి.సుబ్బారావు, టి.వెంకటేశ్వరరావు, ఎస్.కె.సైదా, టి.జగపతి, జి.ప్రకాష్, వి.వాసుకుమార్, వి.శ్రీనివాస్, జి.సుధీర్, బొల్లిముంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

అకాల వర్షంతో ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఆటోనగర్ సమీపంలో చెట్ల కొమ్మలు విరిగి ట్రాఫిక్కు కొంతమేర ఆటంకం కలిగించాయి. పెదకాకాని, నంబూరు పరిసర గ్రామాలలో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ ప్రసారానికి అంతరాయం కలిగించాయి. పెదకాకాని శివాలయంలో చెట్ల కొమ్మలు విరిగి ఆలయ పరిసరాలు మొత్తం చిందరవందరంగా చేశాయి. గుంటూరు, నందివెలుగు రోడ్డులో చెట్లు విరిగి పడి వాహనం చోదకులకు అంతరాయం కలిగించాయి. మండల పరిధిలోని రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన వివిధ ప్రకటన హోర్డింగులు విరిగి గాలికి కొంతమేర కొట్టుకుపోయాయి. శివారు కాలనీలో గుడిసెలు వేసుకున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెట్ల కొమ్మలు విరిగిపడటంతో విద్యుత్ తీవ్ర అంతరాయం కలిగింది. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో సమస్యను త్వరితగతిన పరిష్కరించారు.

సీపీఐ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కారంపూడి : భారత కమ్యూనిస్టు పార్టీ కారంపూడి పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శి షేక్ సైదా శుక్రవారం తెలిపారు. పట్టణ కార్యదర్శిగా సూరే హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా జింకల వెంకట కోటేశ్వరరావు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కారంపూడి పట్టణ మహాసభ కారంపూడిలోని ఆదినారాయణ గారి స్తూపం వద్ద జరిగినది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, సిపిఐ పార్టీ రెంట చింతల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు పాల్గొని ప్రసంగించారు. నూతనంగా ఎన్నికైన సూరె హను మంతరావు, జింకల వెంకట కోటేశ్వరరావు మాట్లా డుతూ సిపిఐ తరపున కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లింగేశ్వరరావు, కే నాగమణి, శశిదేవి, గాలం శ్రీనివాసరావు, జింకల వెంకట రమణ, సైదాబీ, సుభాని పాల్గొన్నారు.